TIMES OF VARTHA (25-08-2025)_times of varha main (13-2).qxd 8/25/2025 7:01 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 25 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 26 పేజీలు 08 వెల : 6/-


### తెలంగాణలో కొత్త సెంటిమెంట్ నినాదం?

# మార్వాడి గో బ్యాక్ ఉద్యమం..!

### ఈ మార్వాడి గో బ్యాక్ సెంటిమెంట్ తెలంగాణ రాజకీయ పునాదులను కదిలించనున్నదా ?

- తెలంగాణ ఆకాంక్షలు
- ఆర్థిక అసమానతలు, సాంస్కృతిక వైవిధ్యం ఉద్యమానికి తీవ్రతరం చేయనున్నదా?








టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ సాయుధ పోరాటం, నాన్-ముల్కీ ఉద్యమం, మళ్లీ దశ తెలంగాణ ఉద్యమాల వంటి చరిత్ర కలిగిన ఈ నేలపై మరోసారి స్థానిక వాదం మళ్లీ ముదురుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సికింద్రాబాద్ బోండా మార్కెట్‌లో దళితుడిపై దాడి, ఆమనగల్ బంద్ నేపథ్యంలో 'మార్వాడీ గో బ్యాక్' ఉద్యమం గ్రామాల వరకు విస్తరిస్తోంది. నాటి తెలంగాణలో ఆంధ్ర క్యాపిటలిస్టులు చూపిన ఆర్థిక అసమానతలు, 'నిధులు-నీరు-ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు' అనే నినాదానికి ఊతమిచ్చినట్లు, ఈసారి మార్వాడీలు, గుజరాతీలు, రాజస్థానీలు, ఉత్తరప్రదేశ్ బనియ వ్యాపారవర్గాల ఆధిపత్యం ఆర్థిక దోపిడీ ఆరోపణలకు కారణమవుతోంది. పూర్వం వ్యాపారం పేరుతో ఈస్ట్ ఇండియా కంపెనీ దేశంలో ప్రవేశించిన తరహాలో కొన్ని దశాబ్దాల క్రితం పాన్ బ్రోకర్ వ్యాపారం పేరిట రాజస్థాన్, గుజరాత్ ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకు తరలివచ్చిన మార్వాడీలు, బేకరీలు, స్వీట్ షాప్స్, హోటల్స్, చాట్ బండార్, నుండి నగరాలకు, పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు తరలివచ్చి జ్యూవెలరీ, వడ్డీ వ్యాపారాలతోపాటు సానిటరీ వేర్స్, ఎలక్ట్రికల్ దుకాణాలు, స్టీల్ షాప్ లో అన్ని రకాల స్పేర్ పార్ట్స్‌ల

ద ఁ ం కా ణా ల

సముదాయాలలో వారి రాష్ట్రాలకు సంబంధించిన వారిని నియమించుకొని స్థానిక వ్యాపార వర్గాలపై గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పై ఆధిపత్యం చెలయించుకుంటూ ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారని ఉద్యమ ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. అదేవిధంగా ఒరిస్సా, బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి ఇంటర్ స్టేట్ లేబర్ యాక్ట్ ను ఉల్లంగిస్తూ లక్షల్లో వేలల్లో కార్మికులు తరలివచ్చి స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని పల్లె ప్రజలు ఆరోపిస్తున్నారు. వారి సంపాదన వారి రాష్ట్రాలకు తరలిస్తూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాబిన్నం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వారు అనుసరిస్తున్న, అంతేగాక తెలంగాణ ప్రాంతంలో సంపాదిస్తున్న పైసా పైసా వారి రాష్ట్రాలకు తరలిస్తూ పల్లె పల్లెలో, గ్రామీణ స్థాయిలో స్వీయ ఉపాధి పై ఆధారపడిన తెలంగాణ వాసులు, వారు గ్రామీణ స్థాయిలో వారు పొందుతున్న స్వీయ ఉపాధి, చిన్న చిన్న వ్యాపార రక్షణ దోపిడీకి గురవుతుందనే వాదన నాటి గోబ్యాక్ ఆంధ్ర, నేటి గో బ్యాక్ మార్వాడీల ఉద్యమం.., తెలంగాణ రాష్ట్రంలోని పల్లె పల్లెకి చేరి రాజకీయ పునాదుల మార్పుకు నాంది పలకనున్నదా అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి. కాంగ్రెస్ ఈ మూడు ప్రధాన రాజకీయ పార్టీల నాయకత్వం తెలంగాణ సెంటిమెంట్ తరహాలో, అసమానతులను తొలగించేందుకు కంకణం కట్టుకున్నారా అన్న ఆలోచన చిరు వ్యాపారస్తులలో కలిగించిందా అని ఉద్యమ కారులు ఆలోచిస్తున్నారు. అంతేగాక తెలంగాణ వనరులు తెలంగాణ వారికే.. తెలంగాణ వ్యాపారాలు తెలంగాణ వారికే అనే స్లోగన్ దిన దినాన విస్తరిస్తుంది.

అంతేగాక తెలంగాణ స్వర్ణకారులలో మార్వాడి వద్దురా! అంటూ స్వర్ణకారులు వ్యాపారస్తులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. గ్రామీణెట్ తెలంగాణలో తిరిగి స్వయం అథారిటీ ఉద్యమాలు వైపు వెళ్లనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ ఉద్యమం తమ చేతుల నుంచి జారిపోనున్నదా అని బిఆర్ఎస్ ఆలోచిస్తుంటే, బలమైన వ్యాపార వర్గంగా పల్లె పల్లెలో విస్తరించిన, మార్వాడీలు గుజరాతీలు రాజస్థానీయులు, ఉత్తరప్రదేశ్ కు చెందిన బనియ వ్యాపార వర్గాల మీద ఆధారపడే బీజేపీ తెలంగాణలో నష్టపోయే ఆస్కారం కనిపిస్తుంది. అంతేగాక వారి క్రెడిబిలిటీకి నష్ట కలగవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్థిక స్థలంబన గో బ్యాక్ మార్వాడి ఉద్యమాన్ని అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆచితూచి నిర్ణయాలు తీసుకోబోన్నదని అధికార వర్గాలు అభిప్రాయ పడుతున్నారు. పూర్వం వ్యాపారాలు చేసుకుంటామని

మిగతా 2లో..

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి..

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవు లకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరా రు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పు తో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లా డారు. నాయకులు మోసం చేసి నా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకా లతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.కేసీఆర్ ముఖ్యమం త్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవై పు అభివృద్ధి, మరోవైపు సంక్షే మంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్ర మే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను



పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు

మిగతా 7లో..



### తయారీ రంగం ఆవిష్కరణల

# కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

### ప్రకృతి ఉత్తమ గురువు..నేర్చుకోవాలిగానీ తప్పుచేయొద్దు :

### బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లైఫ్ సైన్సెస్, మెడికల్ హబ్‌గా తెలంగాణ నిలిచిందనీ, ఇప్పుడు తయారీ రంగం ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్(ఆసియా-పసిఫిక్)-2025లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మనం రూపొందించే దేనిలోనైనా ప్రయోజనం, పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయనీ, దేవుడు గొప్ప డిజైనర్..ప్రకృతి ఉత్తమ గురువు అని చెప్పారు. ప్రకృతి నుంచి నేర్చుకోవాలిగానీ తప్పులు చేయొద్దని సూచించారు. కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్-2047లో భాగంగా 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ కు కేంద్రంగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవని తెలిపారు. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనన్నారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని చెప్పారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామనీ, అందులో పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామని వివరించారు.

# తమిళనాడులో దళపతి విజయ్ రాజకీయ సునామీ..

- పార్టీ తమిళగ వెట్రి కజగం రాష్ట్రవ్యాప్తంగా ఫుల్ పాపులర్
- రెండవ రాష్ట్ర స్థాయి సమావేశం మాత్రం రికార్డులు
- దక్షిణ భారత నటుల్లో ఒక పోస్ట్‌కి ఇంత భారీ స్థాయిలో లైక్ రావడం ఇదే తొలిసారి

న్యూఢిల్లీ : తమిళనాట స్టార్ హీరోగా కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న దళపతి విజయ్ ఇప్పుడు రాజ కీయ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నాడు. ఆయన స్థాపించిన పార్టీ తమిళగ వెట్రి కజగం రాష్ట్ర వ్యాప్తంగా ఫుల్ పాపులర్ అవుతోంది. విజయ్ నిర్వ హిస్తున్న బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలివస్తుండగా, ఇటీవల మధురైలో నిర్వహించిన రెండవ రాష్ట్ర స్థాయి సమావేశం మాత్రం రికార్డులు నెలకొల్పింది. మధురైలో జరిగిన ఈ బహిరంగ సభ కు రికార్డ్ స్థాయిలో ఒక కోటి 40 లక్షల (14 మిలి యన్లు) మంది ప్రజలు హాజరైనట్టు TVK వర్గాలు చెబుతున్నాయి. ఎన్ని అంచనాలు వేసుకున్నా కూడా, ఈ స్థాయిలో



ప్రజలు చేరడం తమిళనాడు రాజ కీయాల్లో గమనించదగ్గ పరిణామం.ఇక ఈ సభ సందర్భంగా విజయ్ తీసిన

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com



## బారాసలోకి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎలమంచిలి శ్రీనివాసరావు

### నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో కేటీఆర్ భేటీ

### బాన్సువాడలో మారనున్న రాజకీయ సమీకరణలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధిపత్యంపై గుర్రుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఇప్పటివరకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి పక్కనే ఉండగా, ఇప్పుడు పరిస్థితి మారుతున్నది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నోటీసులు జారీ చేయడంతో, ఒక్కసారిగా రాజకీయ వాతావరణం ఉత్కంఠకు గురైంది. తమ పార్టీ మారలేదని, లేదా అసలు కాంగ్రెస్లో చేరలేదని కొందరు వివరణలు ఇస్తుండగా, రాబోయే ఉప ఎన్నికల అవకాశాలపై లెక్కలు వేసుకుంటూ నేతలు కొత్త మలుపులు తిరుగుతున్నారు. ఈ క్రమంలో బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కదులుతున్నారు. లిలిఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు, బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి హైదరాబాద్‌లో బారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను భేటీ అయ్యారు. ఈ పరిణామాలతో బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం వర్గం - ఏనుగు వర్గం మధ్య ఆధిపత్య పోరు మరింత ముదురే అవకాశం కనిపిస్తోంది.

# మార్వాడి గో బ్యాక్ ఉద్యమం..!

(మొదటి పేజీ తరువాయి)..




భారతదేశంలో ప్రవేశించిన ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ ప్రజల ఆకాంక్షలు, ఆర్థిక అసమానతలను చూపిస్తూ దేశ సంపాదన దోచుకపోయినట్లు, నేడు మార్వాడీలతో పాటు, హెూటల్స్ బేకరీలు చాట్ బండార్ స్వీట్ షాపులు పాన్పురి షాపుల పేరిట కర్ణాటక నుంచి తెలంగాణకు వస్తున్న వారు, ఉపాధి కోసం ఒరిస్సా బీహార్ బెంగాల్ ఛత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుండి వస్తున్న కార్మికులు, ఆఖరికి వరి నాట్లు వేసే స్థాయికి చేరుకొని తెలంగాణ సంపదను దూసుకుపోతున్నారని అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ వారికి కనీసం హామాలీ పని కూడా దొరకకుండా ఇంటర్ స్టేట్ లేబర్ యాక్ట్ లైన్ ఇస్తూ రాష్ట్రాల కార్మికులను ముఖద్దంలో పేరిట ప్రతి మిల్లులో గుంపులు గుంపులుగా సూపర్వైజర్ నుండి, హామాలి వరకు కమిషన్ బేస్‌లలో నియామకాలు జరుపు తెలంగాణ వారికి అన్యాయం చేస్తున్నారని ఈ ప్రాంత కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేగాక ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి తమ ఆర్థిక స్తోమతలను డబ్బులు చేస్తున్న వారికి ఈ ప్రాంత నాయకులే వారికి చేరదీసి దొంగ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఇప్పిస్తూ ఆశ్రయం కల్పించడం విస్మయాన్ని కలిగిస్తుందని స్వచ్ఛంద సేవా సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో తెలంగాణ ఉద్యమం విజయవంతమైన తరహా లో ఇప్పుడు స్థానిక వాదానికి.. మార్వాడి గో బ్యాక్, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ హక్కులను కొల్లగొట్టు ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారంటూ చేపట్టిన ఉద్యమం ఏదో రూపంలో అన్ని వర్గాలలో దూరి ఉద్యమ దిశగా ప్రయాణించే అవకాశాలు నిండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నగరాల నుండి పల్లె ప్రాంతాల వరకు మార్వాడిలా వ్యాపారం, అన్ని రంగాలలో అధిపత్యం, వ్యాపార దోపిడి ఆరోపణలకు ఆజ్యం పోస్తుంది. ఈ ఉద్యమం తెలంగాణలోని యాదాద్రి, నల్లగొండ మహబూబ్ నగర్ జిల్లాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో వ్యాపార వర్గాల వారు వారి వారి వ్యాపార సముదాయాలను మోస్తూ ర్యాలీలు, బందు వంటి కార్యక్రమాలను చేపట్టుతూ ప్రజల్లో తీసుకుపోయే ప్రయత్నాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుడి నుంచి బడా సెట్ల వరకు, తెలంగాణ రాష్ట్రంలో చేరి స్థానిక వనరులను దోచుకోవడమే గాక, స్థానిక కార్మికుల హక్కులను కూడా కాల రాస్తున్నారని మార్వాడి గో బ్యాక్ ఉద్యమకారులైన ఓయూ జేఏసి, వైశ్య వికాస వేదిక, రాష్ట్ర స్వర్ణకారుల సంఘాలు, స్థానిక కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాటి బ్రిటిష్ వారు దేశ ప్రజలకు దోచుకున్న తరహాలో మార్వాడీలు అన్ని రంగాల లో దూరి దోసుకుంటున్నారని వీరి దోపిడీకి ఈస్ట్ ఇండియా కంపెనీ నాడు చేసిన దోపిడీతో ఆల్ ఇండియా స్వర్ణకారుల సంఘం సభ్యులు కే.శ్రీకాంత్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేవేందర్ చారి, ఇతర సంఘాల నాయకులు, వ్యాపారస్తులు, పోలుస్తూ చర్చకు దారి తీస్తున్నారు. ఇటీవల ఒక మార్వాడి యాదగిరిగుట్టలో రూ.38 కోట్లు జై భవాని జ్యూవెలరీ షాప్ అతను యాదగిరిగుట్ట ప్రజలను ముంచి బిచానా లేపాడని, అదేవిధంగా మరెందరో మార్వడి వ్యాపారస్తులు పాన్ బోకర్ స్థాయి నుండి కోటీశ్వరులకు ఎదగడమే గాక ఈ ప్రాంత సంపదన యావత్ వారి రాష్ట్రాలకు పంపించడం ఎంతవరకు సబవని వారు ప్రశ్నిస్తున్నారు. ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుమారు 130 మార్వాడీలకు చెందిన షాపులు, సుమారు వందకు పైగా మార్వాడీల కుటుంబాలు ఉన్నాయని స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, ఆ సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది మేస్త్రీలు, ప్లంబర్లు అన్ని రకాల పనిచేసే కార్మికులు జగదేవ్ పూర్ చౌరస్తా నిత్యం దర్శనం ఇచ్చిన సంబంధిత లేబర్ అధికారులు కానీ, ఇతర అధికారులు కానీ వారి దగ్గర ఉన్న పత్రాలను క్షుణంగా పరిశీలించిన దాఖలలో కనిపించడం లేదని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక వనరులను కాపాడుకోకుంటే,ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర క్యాప్ లిస్టులో తెలంగాణ వనరులను దూసుకుపోయినట్లు వీరు కూడా దోసుకుపోయే ఆస్కారం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోభాగంగా షేక్ పెట్ పరిధిలోని 22 బూతులకిమాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఇంచార్జి యివ్వడడం జరిగింది, దానిలో భాగంగా ఆదివారం ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ , మండల అధ్యక్షులు నందు పటేల్ , తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మసత్యనారాయణగా మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు రాజ్యాంగం తెలిస్తే వీరికి ప్రమోదం - వారికి ప్రమాదం

### - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



రాజ్యాంగ విద్య ప్రజలకు అందిస్తే కొందరికి ప్రమోదంగా ఇంకొందరికి ప్రమాదంగా ఉంటోందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో రాజ్యాంగ అధ్యయనం - ఎవరికి ప్రమోదం? ఎవరికి ప్రమాదం? అనే అంశంపై మాట్లాడారు. ప్రకృతి విధ్వంసం లేని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే అభివృద్ధిని కోరుకునేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పోరాడుతున్నారన్నారు. పౌరులకు హక్కులతో పాటు విధులను, బాధ్యతలపై అవగాహన కల్పిస్తే చైతన్యం పెరిగి మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు, అధికారులు, పాలకులు, న్యాయకోవిదులు ... ఇలా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని రాజ్యాంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజాస్వామ్యం మెరుగుపడాలంటే ఓటు విలువను ప్రచారం చేయాలని ఎన్నికల సంఘం స్వతంత్రంగా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు. పెట్టుబడిదారులే నేరుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే చట్టాలు దుర్వినియోగం కావడమే కాకుండా కొత్త చట్టాలు వారికి అనుకూలంగా చేసుకుంటారన్నారు. ఈ పరిస్థితి విషమంగా తయారుకాకూడదంటే ప్రజలు చైతన్యం పెంచుకుని సరైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైతే లాభాల వేటలో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తారో, ఎవరైతే సమాజంలో అసమానతలు, మౌఢ్యం ఉండాలనుకుంటారో, అవినీతి, అరాచకాలు సృష్టిస్తారో, అధికార దుర్వినియోగానికి పాల్పడతారో వారు రాజ్యాంగ విలువలు ప్రజలకు తెలియకూడదని, ప్రజలు చైతన్యం కాకూడదని కోరుకుంటారన్నారు. ప్రజలు చైతన్యం పొందితే వారికి ప్రమాద ఘంటికలు మోగినట్లేనన్నారు. రాజ్యాంగం మౌళిక స్వరూపం మార్చే కుట్రలు, ప్రాథమిక హక్కులకు భంగం వాటల్లే కుట్రపూరిత చట్టాలను తెచ్చే ప్రయత్నాలను ప్రజాస్వామిక వాదులు ప్రజల మద్దతుతో పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లోఈరోజు స్టడీ సర్కిల్లో పాల్గొన్న వారి పేర్లు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు,జొన్నలగడ్డ సునీత, ఎరగాని కృష్ణవేణి, చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, బూర్గుల అప్పాచారి, గండు సైదులు, ఉప్పర శ్రీను, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి పున్నయ్య, షేక్.సిలార్, గుగులోతు నరేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, తేనె వెంకటేశ్వర్లు , బి గోపి తదితరులు పాల్గొన్నారు

## నాగారం ఎస్సై ఐలయ్యకు కాంగ్రెస్ నేతల సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా నాగారం మండల పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐలయ్య, నేర నియంత్రణలో, శాంతి భద్రత పరిరక్షణలో విశేష కృషి చేసి జిల్లాలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా గుర్తింపు పొందారు. ఇటీవల జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందుకున్న సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు సుంకరి జనార్దన్ ఆధ్వర్యంలో, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఐలయ్యకు శాలువా కప్పి సన్మానించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, మున్ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, కొండ మల్లేష్, ఎల్మకంటి సోమన్న, భయ్యం వెంకన్న, గైగుల్ల లింగయ్య, వడ్లకొండ వేణు, బుక్క శ్రీను, గద్దల సైదులు, పాల్వాయి పర్శ, చిత్తలూరి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దేవరకొండ కిరణ్, కొమ్ము నరేష్, యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జేరిపోతుల సంపత్, కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో పడకేసిన పారిశుద్ధ్యం

- ప్రజలు దోమలతో రోగాల పాలు... ఇండ్లలో మురుగు నీటితో జ్వరాలు...
- నిద్రలో గ్రామపంచాయతీ సిబ్బంది





టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలోని ఎస్సీ కొత్త కాలనీకి వెళ్లే రోడ్డు బురదతో కూరుకుపోయి, మురుగు నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నడవడమే కష్టంగా మారగా, వాహనదారులు సైతం ప్రమాదానికి గురవుతున్నారు. లిలి"ఒక సంవత్సరం నుంచి ఒక్క వీధిలైట్ కూడా వేయలేదు... చీకట్లో పాములు, తేళ్లు తిరుగుతున్నాయి"లిలి అని నివాసితులు గగ్గోలు పెడుతున్నారు. ఇక 6వ వార్డులో వర్షపు నీరు, మురుగు నీరు కలసి ఇండ్లలోకి చేరిపోవడంతో దుర్వాసన, దోమల బెడదతో జ్వరాలు పట్టిపీడిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వర్షాలు ఆగి ఐదు రోజులు గడిచినా గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. "డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది... చెత్తను శుభ్రం చేయడంలో అధికారులు విఫలమయ్యారు" అని కాలనీవాసులు ఆరోపించారు. తుంగతుర్తి స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ తక్షణమే జోక్యం చేసుకొని, మురుగు నీటిని తొలగించి, గ్రామ ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాలని ఎస్సీ కాలనీ, 6వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కరీం నగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించే జనహిత పాదయాత్ర లో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఖలేఖ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా

### ఉత్సవ నిర్వాహకులకు అవగాహన సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని చింతకాని ఎస్.ఐ నాగుల్ మీరా తెలిపారు. ఆదివారం నిర్వహకులకు, డి.జె యజమానులకు గ్రామ పెద్దలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మండపం నిర్వహకులు ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేసి,విద్యుత్ శాఖ అనుమతి పత్రం, మైక్ పర్మిషన్ అనుమతి పత్రంతో జత చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని,డి.జె లకు ఎటువంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. .మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇతరులకు ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
25-08-2025


# ఎస్సార్ నగర్‌లో మర్మ క్షేమ హాస్పిటల్ ప్రారంభోత్సవం..

**మర్మ క్షేమలో 87 ఏళ్ల నాటి పాండిత్య వారసత్వం..**

**టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఎస్సార్ నగర్ లోని " మర్మ క్షేమ హాస్పిటల్ " ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని, హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుంది ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ-ఆధారిత చికిత్సపై నిర్మించబడింది. మూడు తరాల అంకితభావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స యొక్క పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు, సామరస్యాన్ని పునరుద్ధరించింది అన్నారు. రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి, శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్-ఇన్వాసివ్, పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎండి ఆయుష్ టీవీ హరికృష్ణ , ఎండీ సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెడ్ భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్, సీఈఓ ఏం క్యూ ఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈఓ బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండి లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ ఏం ఆర్ మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డిఎన్ బీ అనేస్తేషియా %౮% ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఆర్గాటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఏసీపీ ఎస్సార్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అండగా ఉంటా..

**మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



క్రీడాకారులకు అండగా ఉంటానని బిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ హామీ ఇచ్చారు. కోచ్ భరత్ రాజ్, నిరీక్షణ, నందిని, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వారిని ఆయన అభినందించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగే రన్నింగ్ పోటీల్లో ప్రతిభా కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## వడ్డెర జాతీయ సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్‌ని సన్మానించిన సంఘం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్‌ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించిన కోటగిరి మండలం, నసుర్లాబాద్ మండలం లోని వడ్డెర సంఘం నాయకులు , యువకులు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ మాజీ ఉప సర్పంచ్ కోడిదెల వెంకట్, కంశేట్పల్లి మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి వెంకట్ ఇతర వడ్డెర బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## పాత బాన్సువాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కనకుంట్ల రాజు నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పాత బాన్సువాడ ముదిరాజ్ సంఘం ఆవరణలో ఆదివారం నాడు ముదిరాజ్ కుల పెద్దలు, గ్రామస్తులు, తరుపు పెద్దమనుషులు అందరూ సమావేశమై ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా కనుకుట్ల రాజును ఎంపిక చేసుకున్నారు. పాత బాన్సువాడ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా కనకుట్ల రాజు, ఉపాధ్యక్షులుగా సంగమేశ్వర్ ,అంజయ్య ,ప్రధాన కార్యదర్శిగా గాంధారి సాయిలు, సహాయ కార్యదర్శిగా పోల్కం రాజు, కోశాధికారిగా నాటకారి రాజులను ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత బాన్సువాడ ముదిరాజ్ సంఘం కుల పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## వసతి గృహంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



వసతి గృహంలో ఉండే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోనన్నట్లు బిక్కనూర్ బీసీ వసతి గృహం వార్డెన్ సునీత చెప్పారు. ఆదివారం తల్లిదండ్రుల సమావేశం వసతి గృహంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వసతి గృహం నుంచి విద్యార్థులు ఇంటికి వచ్చినప్పుడు సెల్ ఫోన్ ఇవ్వవద్దని సూచించారు.

## చిన్న మండవ గ్రామంలో చర్చిలకు గోడ గడియారాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టివిక్రమార్క ఫోటోతో ఉన్న గోడగాడియరాలు ప్రతి ఒక్క చర్చికి పంపిణి చేసిన చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ కమిటీ. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, మరీదు రామకృష్ణ గౌడ్, చింతకాని మండలం యూత్ ఉపఅధ్యక్షుడు ఆత్మకూరి రవికుమార్, పర్చాగాని సీతయ్య, నిమ్మ తోట ముత్తయ్య, అరికోట్ల ఏసోబు, వలపట్ల రమేష్, కాశీమాల అశోక్. నాగ బూసి, ఇస్సాకు, సంజీవ, నాగేశ్, దాసు, కార్యకర్తలు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వరద నీటి సమస్యను పరిష్కరించండి..

**అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ లో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరద నీటి సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. వర్షపు నీటితో పాటు మట్టి కూడా రోడ్డు మీద రావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి రోడ్డుపైన పేరుకుపోయిన మట్టిని తొలగించి శుభ్రం చేయాలని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జీహెచ్ఎం సి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉ ఒడి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, ఆంజనేయ ప్రసాద్, తదితరులున్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పుట్టపాక పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

మండలంలోని పుట్టపాక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి పూర్తిచేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు పుట్టపాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులను కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏడుకొండలు, కల్పలత, వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్రీరాములు, మోహినుద్దీన్, రవీందర్, జలంధర్ మరియు ఈ కార్యక్రమంలో 76 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు..

## బాధితుడికి రూ.10వేల ఆర్థిక సాయం

**అందజేసిన మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మహారాజ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజక వర్గం బీర్కూర్ మండలంలో గత కొన్ని రోజుల క్రితం బరంగేడిగి గ్రామానికి చెందిన లక్క పల్లి గంగొండా (సతీష్ పవార్) హఠాత్తుగా మరణించడం జరిగింది. ఆయన ఇద్దరు పిల్లలు అనాధగ మారడంతో ఇట్టి విషయం తెలుసుకొని మాజి జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ పెద్ద ఎక్లారలో వాళ్ళ బంధువుల దగ్గర ఉంటున్న పిల్లలకి తన వంతు సాయంగా రూ.10వేల ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నమండవ గ్రామ సమస్యలపై సెక్రెటరీ వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ సెక్రెటరీ ధనలక్ష్మికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ చెత్త కోసం తిరిగేలా చూడాలని ,అలాగే గ్రామంలో సీజన్ ప్రబలకుండా బ్లీచింగ్ , దొమ్మల మందు పాగింగ్ చేయలని కోరారు . గ్రామంలో వీదిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందికు గురవుతున్నారని విద్యుత్ బలుపులు ఆమార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల రాంబాబు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పర్చగాని ఏడుకొండలు, దారేల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ దోకుపర్ధి శేఖర్, కాశీ మాల హిమాలయాలు, పాల్గొన్నారు.

## పక్కా ప్లాన్‌తోనే.. మేడిపల్లి హత్య ..

**● కేసులో సంచలన విషయాలు వెల్లడించిన డీసీపీ..**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పథకం ప్రకారమే అత్యంత కిరాతకంగా హత్య చేశాడని డీసీపీ పద్మజ వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని మాయం చేసేందుకు ముక్కలు ముక్కలుగా కోసి మూసీలో పడేశాడని తెలిపారు. మొత్తం బాడీని మాయం చేయా లని అనుకున్నప్పటికీ.. అంతలోనే భయపడటంతో పోలీసులకు దొరికిపోయాడని వివరించారు. మేడిపల్లి హత్య కేసు వివరాలను డీసీపీ పద్మజ వివరించారు. మహేందర్ రెడ్డి, స్వాతి ఇద్దరూ కులాంతర వివాహం చేసుకున్నారని తెలిపారు. పెళ్లయినప్పటి నుంచి దంపతుల మధ్య గొడవలు ఉండేవని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకే గొడవ పడేవాళ్లని.. ఈ నెల 22న కూడా ఇలాగేగొడవపడ్డారని చెప్పారు. గతంలో స్వాతికి అబార్షన్ చేయి ంచాడని ఆమె తెలిపారు. ఇప్పుడు మళ్లీ గర్భవతి కావడంతో మెడికల్ చెకప్‌లకు తీసుకెళ్లమని స్వాతి అడిగింది. ఈ క్రమం లోనే మొదలైన గొడవ పెద్దగా మారడంతో ఆమెను చంపేయా లని నిర్ణయించుకున్నాడు. ఇంట్లో ఉన్న భార్యను గొంతు నులిమి చంపాడు.'అనిడీసీపీ తెలిపారు. పథకం ప్రకా రమే భార్య స్వాతిని మహేందర్ రెడ్డి హత్య చేశాడని డీసీపీ పద్మ జా రెడ్డి తెలిపారు. స్వాతి మృతదేహాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేశాడని పేర్కొన్నారు. బాడీని ఒక్క సారిగా తరలిం చడం వీలుకాక ముక్కలుగా చేశాడని తెలిపారు. ముందుగానే బోడుప్పల్‌లో కొన్న హాక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా కోశాడని చెప్పారు. తల, కాళ్లు, చేతులు కవర్లలో పెట్టి విడతల వారీగా బయటపడేశాడని తెలిపారు. మొత్తం బాడీ మాయం చేయాలని మహేందర్ రెడ్డి ప్లాన్ చేశాడు.. కానీ అంతలోనే భయపడ్డాడని చెప్పారు. మూడుసార్లు మూసీకి వెళ్లి వచ్చిన తర్వాత మహేందర్ రెడ్డి తన చెల్లికి కాల్ చేశాడని.. తన భార్య కనిపించడం లేదని ఆమెకు చెప్పాడని అన్నారు. మహేందర్ రెడ్డి ఫోన్ చేసిన వెంటనే అతడి బావ ఇంటికి వచ్చాడని చెప్పారు. మహేందర్ రెడ్డి బావకు అనుమానం వచ్చి ందని తెలిపారు. అతని సూచన మేరకు మేడిపల్లి పోలీస్ స్టేష న్‌లో మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చి, ఏం తెలియనట్టు నటిద్దామని మహేందర్ రెడ్డి ట్రై చేశాడని పేర్కొన్నారు. కానీ మా ఇన్‌స్పెక్టర్ ఏదో జరిగి ఉంటుందని అనుమానించాడని తెలిపారు. అందుకే మహేందర్ రెడ్డిని వెంటపెట్టుకుని ఇంటికి వెళ్లాడని చెప్పారు. ఇంట్లో తల, కాళ్లు, చేతులు లేని మృతదేహం గుర్తించామని తెలిపారు. మొం డానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మిగి లిన శరీర భాగాల కోసం మూసీలో గాలిస్తున్నామని తెలి పారు. కీలకఆధారాలనుఫోరెన్సిక్‌ల్యాబ్‌కుపంపించామని పేర్కొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
25-08-2025


# గాంధీ నామ్ చోర్ చేసింది సోనియా కుటుంబం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటలీ దేశం నుంచి వచ్చి గాంధీ పేరును చోరీ చేసింది మీరు కాదా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సోనియా గాంధీ కుటుంబాన్ని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు.. దేశంలో బిజెపి మోదీ 11 ఏండ్ల సూపరిపాలన భరించలేక రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయ చేతకాక రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుతోవ పట్టించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలనీ చూస్తున్నాయని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఓటు చోర్ అని డ్రామాలు చేస్తుండని, ఓటు చోర్ కాదు ఇటలీ నుంచి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. రాహుల్, ప్రియాంక ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిసారని, ఓటు చోర్ జరిగిఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. మన ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడితే ఎన్నికల ముందు దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం అని గగ్గోలు పెట్టి ఇప్పుడు దోషులను ఎందుకు ఇంతవరకు శిక్షించలేదని ప్రశ్నించారు. కెసిఆర్, టిఆర్ఎస్ అవినీతి నాయకులను కాపాడటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నాడని తెలంగాణ సమాజానికి అర్థం ఐతుందని అన్నారు. ఫోన్ టాపింగ్, కరెంటు కొను గోలు కుంభకోణం, కాళేశ్వరం కుంభకోణంలో దోషులను శిక్షించడం ప్రభుత్వానికి చేత కాకపోతే సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేసారు. బీసీ సమాజం పైన తెగ ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎన్నికలో ఒక బీసీ బిడ్డను ఎందుకు నిలబెట్టలేకపోయిదో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొత్తగా మార్వాడి గో బ్యాక్ అని అల్లర్లు చేసే కుట్ర జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే వెనుక కాంగ్రెస్ హస్తం ఉన్నట్లు ప్రజలకు అనుమానం వస్తుందని అన్నారు. హిందువులను విడతీసె కుట్ర జరుగుతుందని దీనికి హిందులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెక్యూలర్ వాదులకు దమ్ముంటే రోహింగ్యల గో బ్యాక్ కు ఉద్యమం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వసం కోల్పోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధం అవుతున్నారని తెలియజేసారు. బిజెపి కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహన్ని నింపడానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రేపు ఇందూర్ జిల్లాకు విచేస్తున్నారని, కావున బిజెపి కార్యకర్త కుటుంబ సభ్యులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ జర్నలిస్టుల పెన్షన్ సొమ్ము పెంపు

## -తెలంగాణలో ఈ పథకం అమలు చేయాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

హైదరాబాద్-ఆగస్టు 24): బీహార్‌లో జర్నలిస్టుల గౌరవ పెన్షన్ స్కీమ్ కింద అర్హులైన జర్నలిస్టులద రికీ 6,000 రూపాయలకు బదులుగా 15,000 రూపాయలు నెలవారీ పెన్షన్ అందించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యిం చింది.అదేవిధంగా గౌరవ పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్ పొం దుతున్న జర్నలిస్టులు మరణిస్తే...వారి జీవిత భాగస్వా మికి జీవితాంతం3,000 రూపాయలకుబదులుగా ఇకనుంచి 10,000 రూపాయలు నెలవారీ పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తా రని, వారు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం అని, సామాజిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, అలాంటి జర్నలిస్టు లకు తమ ప్రభుత్వం గౌరవ పెన్షన్ ఇవ్వడం సము చితమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పేర్కొన్నారు. జర్నలిస్టులు తమ జర్నలిజంను నిష్పాక్షికంగా నిర్వహించడానికి, పదవీ విర మణ తర్వాత గౌరవంగా జీవించడానికి మేము మొదటి నుంచీ జర్నలిస్టులసౌకర్యాలను జాగ్రత్తగా చూసుకుంటున్నామన్నారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు గౌరవ పెన్షన్ పథకం అమలవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన జర్నలిస్టులు వేతనాలు, ఇతర ఆదాయాలు లేక ఆర్థిక, ఆరోగ్య పరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు, ప్రభుత్వాలకు సేవలందించిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చిగౌరవించాల్సినబాధ్యతప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొ న్నారు.

# తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక..

## ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ డివిజన్, రాజు కాలనీలోని డా.బి. ఆర్.అంబేద్కర్ భవన్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం 2025 - 27 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధి కారి పదవుల నియామకానికి సంబంధించి జరిగిన సమావేశంలో అధ్యక్షుడుగా కలమూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా చింతా నర్సింగ్ రావు, కోశాధికారిగా సుంకె దీప్తి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు నల్లా విల్సన్, సలహాదారులు మదాసు నర్సింహులు, మల్లిగారి లక్ష్మీనారాయణ, జేరిపోతుల రవీందర్ రావు, ఎన్.పి.లక్ష్మణ్ రావు, మాజీ అధ్యక్షుడు ఆదిముళ్ళ రాము, మాజీ ప్రధాన కార్యదర్శి రమేష్, సభ్యులు పాల్గొన్నారు...

# మేడ్చల్ లో కాంగ్రెస్ కార్యాలయంను ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



నూతనంగా నిర్మించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ మేడ్చల్ లో ఘనంగా ప్రారంభమైంది .ఈ కార్యక్రమం లో ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,,,టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా ఈ కార్యాలయాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. కూకట్ పల్లి నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ర్యాలీగా తరలి వెళ్లారు...

# టూత్ క్ర్యూ డెంటల్ కేర్ దంత వైద్యశాలను ప్రారంభించిన రాజేశ్వర్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి రోడ్ నెంబర్ - 4లో టూత్ క్ర్యూ డెంటల్ కేర్ దంత వైద్యశాలను, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. మిత్రుడు మధు, ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొనీ రిబ్బన్ కట్ చేసి దంత వైద్యశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మధు, వారి కుటుంబ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు."ప్రజలకు ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యం. ముఖ్యంగా దంత సంబంధిత సమస్యలు ప్రతి కుటుంబంలోనూ ఎదురవుతున్నాయి. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ డెంటల్ క్లినిక్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. మధు, ఈ సేవా రంగంలో ముందుకు రావడం అభినందనీయమైన విషయం" అని వారు సేవలను స్థానిక కాలనీ ప్రజలు ఉపయోగించుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

# ఘనంగా ఆయాన్ష్ గౌడ్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి నిఖిల్ గౌడ్ - సోనీ,ల కుమారుడు ఆయన్ష్ గౌడ్, జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క పుట్టినరోజు వేడుకలలో రాపర్తి కర్ణాకర్ గౌడ్,పాల్గొని అయాన్ష్ గౌడ్,కి పుట్టినరోజు బహుమతిని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు పున్న స్వామి నేత,వెల్లంకి వెంకటేష్ గౌడ్,దోమపెల్లి కిరణ్,రాపర్తి బిక్షం గౌడ్, బంధుమిత్రులు, సన్నిహితులు, తదితరులు,పాల్గొన్నారు.



# చింతకాని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలో అదివారం సాయంత్రం మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా జొన్నలగడ్డ మల్లిశేశ్వరి,ఉప అధ్యక్షులు గా పర్సగాని వేణు,షేక్ రఫీ,కార్యదర్శి గా వెన్న బోయిన సురేందర్ లను మండల రిపోర్టర్లు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గండరపు రామారావు,శెట్టి సురేష్, గంటల తిరుపత చారి,గుండ్ల రాంబాబు,దునుకుల వీరేందర్, కరుణాకర్, పిచ్చయ్య, గోపినాథ్ తదితరులు పాల్గొని నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కౌసల్య మృతికి సిపిఎం సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు బైరు కౌసల్య మృతికి సిపిఎం పార్టీ నాగులవంచ గ్రామ శాఖ సంతాపం,వారి కుటుంబం సభ్యులకు సానుభూతి తెలిపింది, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు సామినేని అప్పారావు, ఆలస్యం కృష్ణమూర్తి, ఎరదేశి నరసింహారావు,సిపిఎంమధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి,గ్రామ కార్యదర్శులు కందరబోయిన కొండలరావు, రౌతు అప్పారావు,బైరు రామయ్య, బైరు శ్రీరాములు గంధం నాగార్జున, బీజేపీ మండలం అధ్యక్షులు. కొండా గోపి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు పుల్లారావు కు సుమారు 39,000/-జక్కుల పవన్ కళ్యాణ్ కు సుమారు 12,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య,మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మాజీ వార్డ్ మెంబెర్ హుస్సేన్, మాజీ వార్డ్ మెంబెర్ నారపోగు వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటనేని పుల్లయ్య, ఆళ్ల మాధవరావు,సిపిఐ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కాంపాటి వెంకటేశ్వర్లు, జాల శ్రీనివాసరావు,దేవాదయ కమిటీ మెంబెర్ బూర వీరబాబు,ఆవుల బాబు, మాణికల వెంకటేశ్వర్లు, నర్సింగుల బిక్షమయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, పణితి కొండలరావు, జక్కుల రామ్ కోటయ్య లు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి గారు కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జున రావు.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని తాళ్లగురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటిలో దొంగతనం చేసిన నిందితురాలను అరెస్ట్ చేయడం జరిగిందని బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్ తెలిపారు. ఆదివారం సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 22న ఇందూరు చంద్రశేఖర్ తన తమ్ముడు పెళ్లి సంబంధం చూడడానికి తాను, తన కుటుంబ సభ్యులతో కలిసి మంచిర్యాలకు వెళ్లి, తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం, బీరువా పగలగొట్టి అందులో రెండు తులాల బంగారు నెక్లెస్, 15 వేల రూపాయల నగదును దొంగలించారని ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు విచారణ ప్రారంభించారు. విచారణలో దొంగతనం జరిగిన రోజు వారింటికి గతంలో వారితో సంబంధం ఉన్న జిల్లాలోని కన్నాల గ్రామం గొల్లవాడ కు చెందిన పుల్లగొర్ల పుష్పలత నేరానికి పాల్పడిందని గుర్తించారు. పుష్పలత గతంలో చంద్రశేఖర్ వద్ద పనిచేసే సమయంలో పుష్పలత తాను పెళ్లి సంబంధాలు కుదురుస్తానని తెలుపగా, తన తమ్మునికి పెళ్లి సంబంధం చూడాలని చంద్రశేఖర్ కోరాడు. తరచూ చంద్రశేఖర్ ఇంటికి వస్తున్న పుష్పలత వారింట్లో దొంగతనం చేయాలని భావించి, సంబంధం ఉందని వారిని మంచిర్యాల కు పంపించి, ఇంట్లో ఎవరినైనా సమయంలో ఇంట్లోకి ప్రవేశించి, ఇంటి తాళం, బీరువా తాళం ఐరన్ రాడ్ తో పగలగొట్టి, 15 వేల రూపాయల నగదు, బంగారు ఆభరణాన్ని దొంగలించింది. ఆదివారం దొంగలించిన బంగారు ఆభరణాన్ని అమ్మేందుకు కన్నాల దగ్గర బుగ్గ టెంపుల్ కమాన్ దగ్గర ఆటో కొరకు ఎదురు చూస్తుండగా తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ బాబాజీ, కానిస్టేబుల్ తిరుమల లు పుష్పలత ను అదుపులోకి తీసుకొని, ఆమె వద్ద నుండి బంగారు నెక్లెస్, 15 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని, ఆమెను బెల్లంపల్లి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చి అనంతరం రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్న యాత్రకు అనూహ్య స్పందన..

- ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ చేనేతలకు వర్తింపజేయాలి : బోల్ల శివ శంకర్
- చేనేతల సంక్షేమం కోసం జీఎస్టీ రద్దు కోసం దేశవ్యాప్త ఉద్యమం చేస్తాం : గడ్డం జగన్నాథం
- చేనేతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : కమర్థపు మురళి
- అంగరంగ వైభవంగా హైదరాబాద్ నుండి పుట్టపాక వరకు నేతన్న ర్యాలీ.
- పుట్టపాకలో ఆకట్టుకున్న.. మహిళల ఫ్యాషన్ షో
- వందలాదిమంది చేనేతలతో పుట్టపాక అంతా చేనేతమయం....
- చేనేత తయారీ కేంద్రాలను సందర్శించి వారికి భరోసా కల్పించిన పద్మశాలి అధినేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్
గజం శ్రవణ్ నేత



ఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతన్న యాత్రకు అనూహ్యస్పందన లభించింది.. అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం చేనేత జాతీయ ఇంచార్జ్ బొల్ల శివశంకర్, నేతృత్వంలో, ఏబీపీఎస్, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,, మహిళా ప్రధాన కార్యదర్శి, చిలువేరు సునీత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమర్తపు మురళి, రామచంద్రరావు, మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, లు యాదాద్రి జిల్లా మునుగోడు నియోజకవర్గం, నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులు చేస్తున్న చేనేత పరిశ్రమ తయారీ విధానాన్ని పరిశీలించి, వారి యోగక్షేమాలను తెలుసుకొని, చేనేత పరిశ్రమకు చేనేతలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, చేనేత చేయూత చేనేత భీమా, త్రిఫ్ట్ పథకాల, వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుట్టపాక అంబేద్కర్ చౌరస్తా నుండి , పద్మశాలి చేనేత భవనం వరకు పద్మశాలి చేనేత ర్యాలీ నిర్వహించి, పద్మశాలీల ఐక్యత ను చాటుకున్నారు... ఈ సందర్భంగా చేనేత విభాగంలో జాతీయ అవార్డులు అందుకున్న చేనేత కార్మికులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా గడ్డం జగన్నాథం గడ్డం జగన్నాథం మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేనేత వర్గాల కోసం హ్యాండ్లూమ్ బోర్డులు , మార్కెటింగ్ ఇన్సెంటివ్, త్రిబుల్ ఆర్ ,బుంకర్ భీమా యోజన ,ఐసిఐసి ఐ లాంబాడి హెల్త్ స్కీమ్ , వర్క్ షర్ట్స్ ఒంటి ఎన్నో పథకాలను రూపొందించి చేనేతను ఆదుకుందన్నారు ఎప్పుడైతే ఎన్డీఏ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పైన పేర్కొన్న పథకాలను రద్దుచేసి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం, తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వం చేనేతపై జిఎస్టి విధించలేదని ప్రస్తుతం ఉన్న మోడీ సర్కార్ చేనేతలపై జిఎస్టి విధించింది అన్నారు గత ఐదు సంవత్సరాలుగా చేనేత పై విధించిన జీఎస్టీ తొలగించాలని దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తూ ఎంతోమంది ఎంపీల ద్వారా పార్లమెంట్లో జిఎస్టి తొలగించాలని వినిపించిన ప్రభుత్వ స్పందించకపోవడం శోచనీయమన్నారు.నేతన్న భరోసా పథకం 6 నెలల కాకుండా మూడు నెలలకు ఒకసారి చెల్లింపు చేయాలని కోరారు మాట్లాడుతూ..బోల్ల శివ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు వెంటనే ఒక లక్ష రుణమాఫీ చేయాలని రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరికీ జియో ట్యాగ్ కల్పించాలని, అర్హులైన ప్రతి కార్మికునికి చేనేత పెన్షన్ అమలు చేయాలని, చేనేత సహకార సంఘ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం విధించిన ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ఉత్పత్తుల వ్యాపారాల లబ్ధి కోసం ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని, ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలని కోరారు, పద్మశాలీలకు హ్యాండ్లూమ్ కార్పొరేషన్, పవర్లూమ్ కార్పొరేషన్, పదవులు వెంటనే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ పద్మశాలి చేనేతలకు కాంగ్రెస్ ఎన్నో వినూత్న పథకాలు అమలు చేస్తున్నదని, పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రత్యేక చొరవతో,చేనేత కార్మికుల జీవనోపాధికి, నేతన్న భరోసా, చేనేత భీమా, నేతన్న పొదుపు, త్రిఫ్ట్ పథకలతో పాటు.. ఎన్నో పథకాలు చేనేతల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, మార్చి నెలలో పద్మశాలీల ఐక్యత సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు 33 కోట్ల రుణమాఫీని, చేయించిన ఘనత, పద్మశాలి సంఘానికి దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఏబీపీఎస్ యూత్ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, టి పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు, చిక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేనేతలకు గుదిబండగా మారిన జిఎస్టిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, చేనేత భరోసాను,, సహకార సంఘ ఎన్నికలను, కార్పొరేషన్ పదవులను వెంటనే ప్రభుత్వం, ప్రకటించాలని వారు పేర్కొన్నారు. ఏబీపీఎస్ మహిళ ప్రధాన కార్యదర్శి, చిలువేరు సునీత, టిపిపిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, రాష్ట్ర రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవళికలు మాట్లాడుతూ నేతన్న భరోసా యాత్రలో భాగంగా, చేనేత కార్మికుల, బతుకు చిత్రాలను స్వయంగా చూశామని, వారు చీరల తయారీ కోసం, వారు, చేస్తున్న పనితనాన్ని, శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని అడిగి తెలుసుకున్నారు, చేనేతల సంక్షేమం కోసం రాష్ట్రంలోని 33 జిల్లాలలో నేతన్న యాత్రను చేపట్టి ఈ యాత్రను దేశవ్యాప్తంగా చేసేందుకు, మహిళలంతా దేశవ్యాప్త పర్యటన చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడ నుండి చేపట్టిన బస్సు యాత్ర, చౌటుప్పల్, నారాయణపూర్ లో, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పుట్టపాక చేరుకున్న అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతన్న యాత్ర ర్యాలీ,చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముందు, మార్కండేయ, కొండ లక్ష్మణ్ బాపూజీ, చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహిళల ఫ్యాషన్ షో ఎంతో ఆకట్టుకుంది వివిధ చీరకట్టులో మహిళలు చేసిన విన్యాసాలను, రాంప్ వాక్ ను అక్కడికి విచ్చేసిన పద్మశాలి చేనేతలంతా ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమం లో ఏబీపీఎస్ మహిళ ప్రధాన కార్యదర్శి చిలువేరు సునీత, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, టీపీపీఎస్ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక,, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు, సామల భాస్కర్,బింగి వైకుంఠం, జిల్లా మహిళా అధ్యక్షురాలు, గజం పుష్పలత, పుట్టపాక గ్రామ అధ్యక్షులు, గజం హనుమంతు, గజం సత్యనారాయణ, కార్యదర్శి గజం వెంకటేశ్వర్లు, కోశాధికారి, ఐటి పాముల శంకర్, రాపోలు బాల సుబ్రమణ్యం, మాజీ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి, "డా"సమత, కల్లేపల్లి తిరుమల, బొడ్డు అశ్విత, చిలువేరు సునీత ల, బాసాని పద్మ ,లక్ష్మీ బండారు, విశ్వ రేఖ మిరియాల, బిల్లా దీపిక కొక్కుల విజయలక్ష్మి, ఐటి పాముల స్రవంతి, రాపోలు హేమలత, గుంటక రూప, నోముల రేఖ, మాదూర్ శశికళ, ,వర్ణ లీల, గుత్తి పూర్ణిమ, వాణి, కృష్ణ సంతోషి, సమత, సబ్బని సంధ్య, రమాదేవి, మహిళలు నేతన్నలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం

ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియాలోని సింగరేణి సివిల్ విభాగంలో ఇంజనీర్(ఎస్ఈ) గా విధులు నిర్వహిస్తూ, ఈనెల చివరన పదవీ విరమణ పొందబోతున్న జయప్రకాష్ సన్మాన కార్యక్రమం ఆదివారం పట్టణంలోని ఇల్లందు క్లబ్ నిర్వహించగా, ఈకార్యక్రమానికి సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్, సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్, సివిల్ విభాగం అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై, జయప్రకాష్ దంపతుల ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, సిఐటియు వివిధ యూనియన్ నాయకులు, ఏరియా ఉన్నత అధికారులు, బంధువులు సన్నిహితులు జయప్రకాష్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం సింగరేణికి సేవలందిస్తూ, పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని జయప్రకాష్ సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా తన విధులు నిర్వహిస్తున్నాడంటే ఆయన సతీమణి, కుటుంబ సభ్యుల సహకారం ఎంతగానో అవసరమని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం జయప్రకాష్ దంపతుల శేష జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విరమణ అనంతరం వారు ఆరోగ్యం పై శ్రద్ధ చూపి, ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సివిల్ డిజిఎం ఎస్ఈ రాము, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఏరియా నాయకులు సివి రమణ, సివిల్ విభాగం పిట్ కార్యదర్శి కల ౹వల శ్రీనివాస్, ఏరియా, సివిల్ విభాగం నాయకులు, సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెం కటస్వామి, సివిల్ విభాగం సూపర్వైజర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్

రోడ్డు ప్రమాదాల నివారించడమే లక్ష్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజల క్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్ లు తెలిపారు. పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గత కొద్ది కాలంగా వరుసగా పడుతున్న వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, ప్రమాదకరంగా మారడంతో ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ, వర్షాలు కారణంగా పాలచెట్టు ప్రాంతంలో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారడంతో, గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. పాలచెట్టు సమీపంలోనే కస్తూర్బా గాంధీ, మోడల్ తదితర ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు తోపాటు ప్రభుత్వ కార్యాలయాలు కలవని, నిత్యం విద్యార్థులు, సింగరేణి కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఇదే మార్గంలో ప్రయాణిస్తూ ఉంటారని తెలిపారు. ఒకానొక సమయంలో గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, సుందర్, చందు, దిలీప్, సంజయ్, సాయి తేజ, రాజు, గోపాల్ లు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన బార్ అసోసియేషన్ క్రికెట్ మ్యాచ్

విజయం సాధించిన మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో మైదానంలో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ బెల్లంపల్లి బార్ అసోసియేషన్ మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా, మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో మొదటగా టాస్ గెలిచిన మంచిర్యాల బార్ అసోసియేషన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా, నిర్ణీత 15 ఓవర్లో ఏడు వికెట్లు కోల్పోయి 102 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు 15 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 100 పరుగులకు పరిమితమైంది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో రెండు పరుగుల తేడాతో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు పరాజయం పాలై, మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు విజయం సాధించింది.



## టిడిపి పార్టీ జెండాలు తొలగించిన నిందితులను కఠినంగా శిక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో హనుమాన్ బస్తి, బూడిదగడ్డ బస్తీలో తెలుగుదేశం పార్టీ(టిడిపి) జెండాలను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని, నిందితులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ మణిరాం సింగ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ బస్తీ చౌరస్తా గ్రంథాలయం ముందు ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన జెండాను, బూడిద గడ్డ నీళ్ల ట్యాంకి దగ్గర వినాయక మండపానికి దగ్గర్లో ఉన్న తెలుగుదేశం పార్టీ జెండాను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్గీయ ఎన్టీ రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ జెండాలను తొలగించడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమేనని తెలిపారు. ఏ పార్టీ వారైనా, ఎవరైనా ప్రజల సంక్షేమం గురించి పనిచేసేందుకు పోటీ పడాలే తప్ప పార్టీ జెండాలను తొలగించడానికి కాదని, సరి అయినది కాదన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లు మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం, మండల ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, సిహెచ్ రమేష్, ఏం గోపాల్, బి సత్యనారాయణ, గైని తిరుపతి, ఎస్కె అస్గర్ భాష, ఆర్ గంగాధర్ గౌడ్, కొత్తూరు నారాయణ, మేకల రాజయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి హసన్, ఎస్ రవి, మేకల నర్సింగ్, పోతుల రాములు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ.. భారీ ఆదాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



శనివారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఆలయం వద్ద ఉన్న ప్రసిద్ధ అష్టముఖి కోనేరులో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకున్నారు.సుమారు 20వేల నుండి 30వేల మంది భక్తులు కోనేరులో పుణ్య స్నానాలు చేసి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.దీంతో భక్తుల రద్దీ సాయంత్రం వరకు కొనసాగింది.ఈ ఒక్క రోజులో ఆలయానికి భారీగా ఆదాయం సమకూరింది. మొత్తం రూ. 2,50,456 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల,ఈవో వేణు తెలిపారు. భక్తులు సమర్పించిన విరాళాలు, పూజల ద్వారా ఈ ఆదాయం చేకూరింది.శనివారం రాత్రి గ్రామస్తులు, ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది.హుండీ విరాళాలు రూ. 86,382, దర్శనం టికెట్లు ద్వారా రూ. 21,350, ప్రత్యేక కుంకుమార్చన ద్వారా రూ. 44,563 అన్నదానం, తైబజార్ దుకాణాల ద్వారా రూ.1,701, కొబ్బరికాయలు, నవధాన్యాల దుకాణాల వేలం ద్వారా రూ. 48,000, లడ్డూ, పులిహోర ప్రసాదం వేలం ద్వారా రూ. 43,000, సైకిల్ స్టాండ్ వేలం ద్వారా రూ. 5,500 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటన సన్నాహక సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ధర్మపురి అర్వింద్ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ నిజామాబాద్ పర్యటనకు రానున్నారు.ఈ పర్యటనకు సన్నాహకంగా ఎడపల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్లో ఆదివారం మండల బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలకు ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ దిశానిర్దేశం చేశారు.పర్యటనను విజయవంతం చేయడంపై కూడా చర్చించారు.
అనంతరం సమావేశంలో కొత్తగా జిల్లా కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులను సత్కరించారు. ఎడపల్లికి చెందిన కందగట్ల రామచందర్, రాదక్క, శ్రీధర్, శ్రీకాంత్ లను ఎడపల్లి మండల బీజేపీ శాఖ తరపున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ మాట్లాడుతూ... కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో మండలంలోని బీజేపీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
25-08-2025



## బంచరాయితండలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు...

### బంజారాల సంప్రదాయానికి ప్రత్యేక తీజ్...

### గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్.. బానోత్ దేవేందర్ నాయక్....

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను బంచరాయితండాలో ఆదివారం తండా వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని బంచరాయితండ లో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు.

### బోరడి ఝుప్కెరో తీజ్ పండుగ ప్రత్యేక ఘట్టం....

తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు మూళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు.

### ఢమోళి చుర్మో...

బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం ను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్ని ఢమోళి అంటారు.

### గాన్ గోర్ పూజా....

తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి ( డోక్ర ) అమ్మాయి ( డోక్రి ) ప్రతి రూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు. పెళ్లి కానీ ఆడపిల్లలు తమను డోక్రిలుగా ఊహించుకుంటారు. పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్లవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు. వారిని సోదరులు ఓదార్పుతారు. బావ వరుస వారు ఆటపట్టిస్తూ కొంచెం దుఃఖం కొంచెం ఆనందంతో ఈ పండుగ కొనసాగుతుంది. యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ బంజారా లు ఘనంగా పూజించుకుంటారు. తీజ్ నిమర్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాభాయ (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదులు గ్రామ పెద్దమనుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహాలక్ష్మి నగర్ వాసవి హై స్కూల్ బెల్దే భవన్ లో నిర్వహించిన వాసవి యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్ష కార్యదర్శులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం అలిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుంచి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80% పన్నులను ప్రభుత్వలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నాం అని, రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ అధికారం లోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి రిజర్వేషన్ 10% కల్పించిన ఘనత మోదీకి బిజెపి పార్టీకి దక్కుతుందన్నారు. యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నూతనంగా ఎన్నికైన యువజన సంఘంలో అధ్యక్షుడిగా తోడుపునూరి అంజయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ నర్సింగ్ రావు గుప్తా, కోశాధికారి పసుపునూరి రఘునాథ్ గుప్తా, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యోగ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. యోగ సంఘం అధ్యక్షురాలుగా కాళే ఐశ్వర్య, సహ కార్యదర్శులుగా టీ.వీ. ప్రవీణ్ నాయుడు, ఆమడాల రజిత, ఆనంద్, కార్యదర్శిగా సి. హెచ్. గంగాధర్, కోశాధికారిగా కమల వాణి, సహ కార్యదర్శులుగా ఎస్. అశోక్, ఎస్. ప్రవీణ్ కుమార్, సభ్యులుగా గాయత్రి, లోహిదాస్, మాధురి, సుధా, విజయ భాస్కర్ నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.




## 21 కిలోమీటర్ల మారథాన్‌ను పూర్తి చేసిన బిజెపి నేత రఘునాధ వెరబెల్లి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- హైదరాబాద్ లో నిర్వహించిన 21.1 కిలోమీటర్లు మారథాన్ ను జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు వెరబెల్లి రఘునాథ్ పూర్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 21.1 కిలోమీటర్ల మారథాన్ లో ఆయన తన కుమార్తె వెరబెల్లి అరుణిమ, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గౌతమ్ నగర్ కి చెందిన బుద్ధినేని స్వరుణ్ తో కలిసి పాల్గొని, మారథాన్ ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండడానికి వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలవడానికి ప్రతి ఏడాది రెండుసార్లు మారథాన్ ను పూర్తి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మారథాన్ పూర్తి చేసిన ఆయనను పలువురు అభినందించారు.

## ర్యాగింగ్ చేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లో జూనియర్ మేడికో విద్యార్థి పై సీనియర్ మెడికో విద్యార్థి ర్యాగింగ్ చేయడాన్నీ వ్యతిరేకిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పత్రికా సమావేశాన్ని నవీపేట్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, డాక్టర్ వృత్తి అనేది సమాజంలో ఎంతో గౌరవప్రదమైనదని అటువంటి వృత్తిని నేర్చుకునే మేడికో విద్యార్థులు ఈ విధంగా తోటి విద్యార్థులను ఇబ్బంది పెడుతూ ర్యాగింగ్ చేయడం, దాడులకు పాల్పడడం చాలా దుర్మార్గమన్నారు. తోటి విద్యార్థి పై సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడినగానీ కళాశాల ప్రిన్సిపల్ ఇప్పటికీ వారి పైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. జూనియర్ మేడికో విద్యార్థి పై సీనియర్ విద్యార్థి దాడి చేశారని స్వయాన దాడికి గురి అయిన విద్యార్థి చెప్పడం దానికి వ్యతిరేకంగా కళాశాల అధికారులు ప్రవర్తించడం బాధాకరమన్నారు. గతంలో మేడికో విద్యార్థి మానసికంగా కృంగిపోవడం తో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. వెంటనే ర్యాగింగ్ చేసిన వారిపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను కళాశాల అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెహానా, అజయ్, అన్వేష్, రెహానా, అనస్ తదితరులు పాల్గొన్నారు.




## హెూరాహెూరీగా సాగిన బార్ అసోసియేషన్ క్రికెట్ మ్యాచ్

### విజయం సాధించిన మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో మైదానంలో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ బెల్లంపల్లి బార్ అసోసియేషన్ మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా, మ్యాచ్ ఆద్యంతం హెూరాహెూరీగా సాగింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో మొదటగా టాస్ గెలిచిన మంచిర్యాల బార్ అసోసియేషన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా, నిర్ణీత 15 ఓవర్లో ఏడు వికెట్లు కోల్పోయి 102 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు 15 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 100 పరుగులకు పరిమితమైంది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో రెండు పరుగుల తేడాతో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు పరాజయం పాలై, మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు విజయం సాధించింది.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం: ఆంగోత్ చందులాల్

### ఆదివాసి హక్కుల కార్పొరేటీకరణ, కగార్ హత్యకాండ, కాల్పుల విరమణపై బహిరంగ సభకు అనుమతి నిరాకరణ

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ ప్రతినిధి



ఆదివాసి హక్కులు, కార్పొరేటీకరణ, కగార్ హత్యకాండ, కాల్పుల విరమణ అంశాలపై వరంగల్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించదలచిన బహిరంగ సభకు ప్రభుత్వం నిరంకుశంగా అనుమతి నిరాకరించిందని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాత్రి నుంచే అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు జరిగిన అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. జీవించే హక్కు, సభ నిర్వహణ హక్కు వంటి మౌలిక హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, అణచివేత చర్యలతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ డిమాండ్ చేసింది.

## గోల్డ్ మెడల్ సాధించిన విలువిద్య క్రీడాకారిణిని అభినందించిన సంజీవరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఇంటర్నేషనల్ ఆర్చరీలో గోల్డ్ మెడల్ సాధించిన విలువిద్య క్రీడాకారిణిని జిల్లా ఆశ్చర్య అసోసియేషన్ అధ్యక్షుడు, నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి అభినందించారు. కెనడాలో జరుగుతున్న అంతర్జాతీయ విలువిద్య పోటీల్లో భారతదేశానికి బంగారు పతకం సాధించడం పట్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, రాష్ట్ర అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ భారతదేశనికి బంగారు పతకం సాధించిన చీకిత తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన చికిత అండర్-21 కాంపౌండ్ విభాగంలో బంగారు పథకం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఆమె మునుముందు భారతదేశ తరపున పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని, అలాగే కోచ్ క్రాంతి కుమార్ కు కూడా అభినందనలు తెలిపారు. చికితకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున, తెలంగాణ అర్చరి అసోసియేషన్ నుంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు.

## నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ను అరికట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నో విద్యార్థి ఉద్యమాలతో సాధించుకున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తరచుగా ర్యాగింగ్ ఘటనలు జరగడం సంబంధిత అధికారుల లోపమని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఆరోపించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ఏర్పడిన నుంచి మెడికల్ కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలకు, ర్యాగింగ్ ఘటనలకు నిలయంగా మారిందని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని, చాప కింద నీరుల హాస్టల్స్ లో గ్రామాల నుండి వచ్చే జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడుతున్నారని, సంబంధిత అధికారులకు తెలిసినా కానీ చర్యలు చేపట్టకుండా బయటకు తెలియనియకుండా అనేక సార్లు ప్రయత్నాలు చేశారని అన్నారు. ఎంబిబిఎస్‌జూనియర్ విద్యార్థి కి ర్యాగింగ్ చేసి దాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, నగరంలో ర్యాగింగ్ కు వ్యతిరేకంగా విద్యార్థులు నిలవాలని, నిజామాబాద్ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా నాయకులు మనోజ్, నిఖిల్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, గౌతం, సాయి చరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మలో కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని గ్రామం నందు బచ్చు అనసూర్య దిశా దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఎస్ కే ఖాసీం , బచ్చు వెంకట నరసయ్య వెంకట్ నారాయణ , కొమ్మిని రామారావు, సిపిఎం నాయకులు గడ్డం కోటేశ్వరావు,గ్రామ ఆకుల చంద్రయ్య పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
25-08-2025
7

# ప్రతి ఒక్కరూ హక్కులను పొందాలి

## సమాచార హక్కు చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాధుల పూర్ణచందర్

**వరంగల్,ఆగస్టు24,టైమ్స్ ఆఫ్ వార్త:**



ప్రతి ఒక్కరూ తమ హక్కులను పొందాలని, ప్రతి సామాన్యుడికి హక్కుల ఫలాలు అందే వరకు ఈ సమాచార హక్కు చైతన్య సమితి పోరాడుతుందని ఎస్.హెచ్.సీ.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు సాధుల పూర్ణచందర్ అన్నారు. ఆదివారం వరంగల్ కరిమాబాద్ లోని ఆకారపు వీరలక్ష్మి గవర్నమెంట్ హై స్కూల్ లో సమాచార హక్కు చైతన్య సమితి రాష్ట్ర, జిల్లా కార్యవర్గం, మహిళా రాష్ట్ర, జిల్లా కార్యవర్గం రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హక్కుల సాధనపై చర్చల సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు పూర్ణచందర్ హాజరై, నూతన సభ్యత్వ నియామక పత్రాలను సభ్యులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి సామాన్యుడు తమ హక్కులను పొందే వరకు మనం సామాన్యునికి అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించారు. అనేక సమస్యలపై ఎలా పోరాడాలి. వాటిని చట్టపరమైన సెక్షన్ ల ద్వారా ఎలా సాధించుకోవాలి అనే అంశాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిమ్మని లత రాష్ట్ర మహిళా కన్వీనర్, బుదారపు సాంబయ్య, రాష్ట్ర కమిటీ ల ఇన్చార్జి, గుటోజు వేణు, శ్రీరామ్ మల్లేశం, గందె జగ్గారా వు, ఆడెపు శ్రీనివాస్, ఐతం నగేష్ రాష్ట్ర కమిటీ మెంబర్లు, దేవులపల్లి కమలాకర్ వరంగల్ జిల్లా కన్వీనర్, మిట్టపల్లి ప్రసాద్ ఖిలా వరంగల్ మండల కన్వీనర్, జిల్లా కమిటీ నూతన సభ్యులు పోరండ్ల శ్రీధర్, ఎండి హుస్సేన్, మహిళా జిల్లా కార్యవర్గం మల్లిపెద్ది సునీత వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్, శ్రీరాముల పద్మ వరంగల్ జిల్లా మహిళా కో కన్వీనర్, మాదాసు లత, వరంగల్ జిల్లా మహిళా కమిటీ సభ్యులు నూక స్వరూప, ఓని రజిత, తమ్మిశెట్టి కళ్యాణి, బెర రామలీల హనుమకొండ జిల్లా మహిళా కన్వీనర్, నూతన సభ్యులు ఉదమారి సునీత, చారకొండ శ్రీదేవి, బొడ్ల అరుణ, చింత జ్యోతి, లావణ్య, అరికాల లావణ్య, గౌతమి తదితరులున్నారు.

# "ఆరోగ్యమే మహాభాగ్యం"

## రోటరీ జిల్లా 3150 న్యూ జనరేషన్స్ రీజినల్ చైర్మన్ ఆకుల అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం మరొకటి లేదని రోటరీ జిల్లా 3150 న్యూ జనరేషన్స్ రీజినల్ చైర్మన్ ఆకుల అశోక్ అన్నారు. స్థానిక డిచ్పల్లిలో గల మానవతా సదన్ (బాల బాలికల వసతి సముదాయం) లో విద్యార్థులకై కంటి, దంత, చర్మ సంబంధిత ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు శ్యాం సుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ జిల్లా 3150 న్యూ జనరేషన్స్ రీజినల్ చైర్మన్ ఆకుల అశోక్ హాజీరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ నీటి టెక్నాలజీ జనరేషన్లో విద్యార్థులే కాకుండా పెద్దలు కూడా ఆరోగ్యంపై కనీస అవగాహన లేక అనేక రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, పురాతన రోజులలో ఆరోగ్యమే మహాభాగ్యం అను నానుడి సత్యమైనదని దాని వైపు అందరూ పయనించాలని, పౌష్టికమైన ఆహారాన్ని భుజిస్తూ తగ్గిన వ్యాయామం చేస్తూ రోజు దినచర్యలో మన ఆరోగ్యం పై కనీస జాగ్రత్త అవగాహన ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంటి పరీక్షలను ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి, చర్మ సంబంధిత పరీక్షలను ప్రముఖ స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మానస వైద్యత, దంత సమస్యల గురించి డాక్టర్ ఆకుల సాయి రోహిత్, డాక్టర్ స్ఫూర్తి విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన టూత్ బ్రష్లు, పేస్ట్ , మందులను, ఆయింట్మెంట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కోశాధికారి జుగల్ జాజు, విజయ రావు, బాబు రావు, సతీష్ షా, జుగల్ సోనీ, జ్ఞాన ప్రకాష్, జితేంద్ర మలాని, బీనా అగర్వాల్, ఆస్పత్రి సిబ్బంది, మానవత సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై అవగాహన లేని కాంగ్రెస్

- సొసైటీల ముందు బారులు తీరుతున్న రైతులు
- బీసీ రిజర్వేషన్లలోనూ మోసం చేసిన ప్రభుత్వం
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రైతులకు యూరియా ఎంత అవసరమవుతుందో కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. వరి నాట్లు వేసుకునే సమయంలో అన్నదాతలు సొసైటీల ముందు యూరియా బస్తాల కోసం రోజంతా బారులుతీరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లోని బీఆర్ఎస్ నాయకుడు మాన్య పాట్నీ నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్న తో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశాఉ. షెడ్యూల్-9లో చేర్చి బీసీలకు 42 శాతం రిజ్వరేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. యూరియా నిల్వలపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు అవగహన లేని మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ హైదరాబాద్లో ఉంటూ వాట్సప్లో వీడియోలు పోస్టు చేస్తున్నారని నియోజక వర్గ ప్రజల ఓట్లతో గెలిచి వారి సమస్యలు గాలికి వదిలి వేశాడన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి పట్టిం పు లేదా? అని ప్రశ్నించారు. డోర్నకల్ ప్రజలు న్యాయం కోసం పోలీసు స్టేషన్కు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. డోర్నకల్ సీఐ రాజేశ్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెండ్గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. జిల్లా లో బెల్లం, గంజాయి, గుట్కా, ఇసుక తదితర దందాలు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. ఆగస్టు నెల ముగిసిపోతున్నా రైతులకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీళ్లు అందడం లేదని సత్యవతి ఆవేద న వ్యక్తం చేశారు. ఆమె వెంట నాయకులు కాలా యశోధర్ జైన్, మారబోయిన రాంభద్రం, బోడ శ్రీను, కందుల మధు, చంటి, గౌస్, ఐక్యరాజ్, వినయ్, సునీల్ తదితరులున్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హిమేశ్వర గణేష్ మండలి వారు పులాంగ్ చౌరస్తాలో నిర్వహించిన గణపతి ఆగమానం కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచడానికి హిందువులు అంత ఏకం కావాలని, భారతీయుల్లో జాతీయ వాదాన్ని రగిలించడానికి ఆనాడు బలగంగాధర్ తిలక్ వినాయకచవితిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం మొఘలుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని రక్షించడానికి హిందువులను ఒకటి చేయడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారాని పేర్కొన్నారు. బలగంగాధర్ తిలక్ అయినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కోరుకున్నట్లుగా హిందువులు అంత ఒకటి కావాలని, మన దేశం మీద, మన ధర్మం మీద దాడి జరిగితే హిందువులు అంత సంఘాటీతంగా ఒక్కటై తగిన బుద్ది చెప్పాలన్నారు. ఇప్పటికి నిజాం వారసులు కొంత మంది మన ధర్మం పైన, మన గుడుల పైన, మన ఆడబిడ్డల పైన దాడులు చేస్తున్నారని, హిందువులు చూస్తూ ఊరుకోకుండా అందరం ఒక్కటై వారికి తగిన బుద్ది చెప్పాలని అన్నారు. మన ఐక్యత హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు కాబట్టి మన పండుగలను భక్తి శ్రద్దలతో నియమనిష్ఠలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసారు. గణపతి ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండపం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు సుధా, మఠం పవన్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్లో దొడ్డిదారిన డిప్యూటేషన్!

- నిరుడు గురుకుల సొసైటీలోవిధులు
- అవినీతి ఆరోపణలతో తొలగింపు
- తాజాగా కార్పొరేషన్లో పాగా వేసేందుకు అంతా సిద్ధం
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను అందలమెక్కించడమే పనిగా పెట్టుకున్నది. అందులో భాగంగా అవినీతి ఆరోపణలు, వివాదా లను ఎదుర్కొంటున్న ఓ అధికారిని డిప్యూటేషన్పై ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్గా నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఆ అధికారి నియామకానికి ప్రభుత్వ పెద్దలు సైతం అంగీకారం తెలిపినట్టు సమా చారం. దీంతో నేడో, రేపో ఉత్తర్వులు వెలువడనున్నట్టు తెలుస్తున్నది. దీనిపై ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్లో జీఎం పోస్టుకు అర్హులైన సీనియర్ అధికారులు ఉన్నారని, వారికి పదోన్నతులు కల్పించకుండా డిప్యూటేషన్పై నియమించ డమెం దుకని ప్రశ్నిస్తున్నారు.ఏడాది నుంచి ఎండీ పోస్టు..3 నెలలుగా జీఎం పోస్టు ఖాళీ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రత్యేకమైంది. షెడ్యూల్డ్ కులాల వారికి సబ్సిడీ రుణాలను అందజేయడంతోపాటు నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు, వ్యవసాయాభివృద్ధి తదితర పథకాలు ఈ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. కార్పొరేషన్ ఎండీగా విధులు నిర్వర్తించిన కరుణాకర్ నిరుడు విరమణ పొందడంతో నాటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉన్నది. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితజ ప్రస్తుతం ఇంచార్జి ఎండీగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ (జీఎం)గా విధులు నిర్వర్తిస్తున్న ఆనంద్ గత మే నెలలో ఏసీబీకి పట్టుబడటంతో ఎస్సీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ (ఏడీ) శ్రీధర్కు జీఎంగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికీ ప్రభుత్వం పూర్తిస్థాయి జీఎంను నియమించలేదు. వాస్తవానికి ఎస్సీ కార్పొరేషన్లో జీఎం పోస్టుకు అర్హులైన సీనియర్ అధికా రులు కొందరు ఉన్నారు. 20 ఏండ్లుగా ఆ కార్పొరేషన్ ఈడీగా వ్యవహా రిస్తున్న దళిత అధికారి ప్రమోషన్ జాబితాలో ముందున్నారు. అదేవిధంగా మరో మహిళా అధికారితోపాటు మరొకరు సైతం సీనియార్టీ జాబితాలో ఉన్నారు. కానీ, వారికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించకపోవడంపై కార్పొరేషన్ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# తమిళనాడులో దళపతి విజయ్ రాజకీయ సునామీ..

(మొదటి పేజీ తరువాయి)..

సెల్ఫీ వీడియోను తన ఇన్స్టాగ్రామ్లో షేర్ చేశాడు. ఈ వీడియోకు మొత్తం 10.3 మిలియన్ల (కోటికి పైగా)లైక్స్వచ్చాయి.దక్షిణ భారత నటుల్లో ఒక పోస్ట్కి ఇంత భారీ స్థాయిలో లైక్ రావడం ఇదే తొలిసారి. విజయ్ ఇన్స్టాగ్రామ్ ఫాలోయింగ్ కూడా ఒక్కసారిగా పెరిగి, కోటిన్నర ఫాలో వర్లు దాటింది.విజయ్ ప్రస్తుతం తనునటిస్తున్న చివరి చిత్రం 'జననాయకన్' షూటింగ్లో ఉన్నా డు.ఈ సినిమా తర్వాత ఆయన నటనకు పూర్తిగా గుడ్బై చెప్పి, 2026 తమి ళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ తరపున పోటీకి సిద్ధమవు తున్నాడు. రాజకీయంగా ఆయన యాత్ర ఇప్పటికే ఉత్సాహంగాసాగుతుండగా,రాజకీయాలలో కూడాఅతడికి మంచి భవిష్యత్తు ఉండొ చ్చనే అభిప్రాయాలు వెల్లివిరుస్తున్నాయి.విజయ్ మీటింగులకు వస్తున్న ప్రజలతో ట్రాఫిక్ సమస్య లు తీవ్రంగా ఏర్పడుతున్నాయి. వాహనాలు నిలిపే స్థలాల నుంచీ, సభ వరకు ట్రాఫిక్ నియం త్రణ కోసం పోలీసులు చెమటోడ్చాల్సి వస్తుంది. విజయ్ ప్రస్తుతం తమిళనాడులో రాజకీయంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న స్టార్. సినీ అభిమానులే ఓటర్లుగా మారుతూ , ఆయన్ని నాయ కుడిగా చూడాలనే ఉత్సాహం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మరి 2026లో ఈ అభిమానాన్ని ఓట్లుగా మలచి విజయ్ కొత్త చరిత్ర సృష్టిస్తాడా అనే ప్రశ్నకు సమాధానం రాబోయే రోజుల్లో తెలుస్తుంది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి

(మొదటి పేజీ తరువాయి)..



చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు. శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒక రోజు కేసీఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

# గురుకులం ఘటనలో టీచర్ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భూపాలపల్లి అర్బన్ బాలుర గురుకుల పాఠశాల టీచర్ రాజేందర్పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ సంపత్రావు తెలిపారు. పాఠశాల తాగు నీటిలో విష పదార్థం కలిపిన ఘటనపై ఎంఈవో దేవానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్ను నిందితుడి గుర్తించి అరెస్ట్ చేసినట్టు చెప్పారు. కాగా, రాజేందర్ను శనివారం రాత్రి విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 25-08-2025



# సీఎం రిలీఫ్ ఫండ్‌కు మెగాస్టార్ చిరంజీవి భారీ విరాళం..

మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆయన ఒక కోటి రూపాయల విరాళం అందించారు. ఇది రాష్ట్ర ప్రజలకు అత్యవసర సహాయం, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో ఉపశమనం కలిగించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కాగా ఈ విరాళానికి సంబంధించిన చెక్కును చిరంజీవి స్వయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికు అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. చిరంజీవి ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుంటారని, ప్రజల సంక్షేమం కోసం అతని కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఇక చిరంజీవి విరాళం ప్రకటనకు సంబంధిత ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మెగా అభిమానులు చిరు మానవతా సేవలను మరోసారి ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇక ఇప్పటికే చిరంజీవి తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, వైద్య సాయం, నేత్రదానం వంటి అనేక సేవలను నిరంతరం అందిస్తూ వస్తున్నారు. రీసెంట్ గానే తన 70వ పుట్టినరోజును జరుపుకున్నారు చిరంజీవి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇక మెగాస్టార్ సినిమాల విషయానికి వస్తే.. టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో "మన శంకరవరప్రసాద్ గారు" అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఇక దీనికి పండగకివస్తున్నారు అనే ట్యాగ్ ఇచ్చారు. ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఉగాది సందర్భంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా ఇప్పటివరకు రెండు షెడ్యూల్స్‌ను పూర్తిచేసుకుంది. చిరు సరసన నయనతార, కేథరీన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే వరుస హిట్లతో దూసుకుపోతున్నారు అనిల్ రావిపూడి. రీసెంట్ గానే సంక్రాంతికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ హీరోగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా భారీ హిట్ అందుకుంది. ఏకంగా 300 కోట్లు కలెక్షన్స్ కొల్లగొట్టి అందరికీ షాక్ ఇచ్చింది. దాంతో ఈసారి చిరంజీవితో అనిల్ ఏ రేంజ్ హిట్ కొడతారో అని జోరుగా చర్చ నడుస్తోంది.



## హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా చిత్రాలు అద్భుతంగా ప్రేక్షకాదరణ పొందుతున్నాయని, రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో స్ట్రీమ్ అవుతున్నాయని సదరు చిత్రాల మేకర్స్ తెలియజేస్తూ హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ పేరుతో హైదరాబాద్‌లో ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'కానిస్టేబుల్ కనకం'లో టైటిల్ రోల్ చేసిన వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ 'ట్రూ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ 'కానిస్టేబుల్ కనకం'. ఇలాంటి మంచి సినిమాలో భాగం అయినందుకు ఆనందంగా ఉంది. అలాగే.. ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా టీమ్స్‌కు కూడా నా అభినందనలు' అన్నారు. ఇంకా డైరెక్టర్లు ప్రశాంత్, సందీప్‌రాజ్, జోసఫ్, సన్నీ, నిర్మాత సాయిబాబా, నటులు చైతన్యరావు, హర్ష, రచయిత బి.వి.ఎస్.రవి, ఈటీవీ ప్రతినిధులు సాయికృష్ణ, నితిన్ చక్రవర్తి కూడా మాట్లాడారు.

## అందర్నీ ఆశ్చర్యపరిచే అరుదైన సినిమా



త్రిబాణధారి బార్బరిక్' చిత్రీకరణ ఎక్కువ రాత్రిపూట, రెయిన్ ఎఫెక్ట్స్‌లోనే జరిగింది. వేసవిలో రెయిన్ సీజన్ ఎఫెక్ట్ తేవడం సులభం కాదు. ఈ విషయంలో చాలా కష్టపడ్డం. నిర్మాత విజయ్ రాజీలేనితనం వల్లే ఇది సాధ్యమైంది.' అని సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆయన ఛాయాగ్రహణం అందించిన సినిమా 'త్రిబాణధారి బార్బరిక్'. సత్యరాజ్ టైటిల్ రోల్ చేశారు. మోహన్ శ్రీవత్స దర్శకుడు. అగ్ర దర్శకుడు మారుతి సమర్పణలో విజయ్‌పాల్‌రెడ్డి అడిదెల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేష్‌రెడ్డి ఆదివారం విలేకరులతో ముచ్చటించారు. ఈ సినిమాలోని ఒక్కో పాత్రకూ ఒక్కో కలర్ గ్రేడింగ్ వాడామని, రెయిన్ ఎఫెక్ట్ సీన్స్ చూస్తే సహజంగా అనిపిస్తాయని, ఇది చాలా గొప్ప కథ అని, అందుకే ఇష్టంతో చేశానని, ఊహించని విధంగా ట్విస్ట్‌లు ఉంటుందని రమేష్‌రెడ్డి తెలిపారు. సత్యరాజ్ పాత్ర హైలైట్‌గా ఉంటుందని, రెయిన్ సీన్స్ కారణంగా ఆయన్ను బాగా ఇబ్బంది పెట్టామని, ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచే అరుదైన సినిమా ఇదని రమేశ్‌రెడ్డి చెప్పారు.

## సముద్రం నేపథ్యంలో మాఫియా మకుటం

విశాల్ తాజా సినిమాకు 'మకుటం' అనే పేరును ఖ రారు చేశారు. ఈ సంద ర్భంగా టైటిల్ టీజ ర్‌ను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. విశాల్‌కు ఇది 35వ సినిమా కాగా, ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సంస్థకు ఇది 99వ సినిమా. రవి అరసు దర్శకుడు. అంజలి, దుషార విజయన్ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. సముద్రం నేపథ్యంలో నడిచే మాఫియా కథగా ఈ సినిమా తెరకెక్కుతున్నట్టు టీజర్ చూస్తే తెలుస్తున్నది. తంబి రామయ్య, ఆట్కొర్జె తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: జి.వి.ప్రకాశ్ కుమార్, నిర్మాత: ఆర్.బి.చౌదరి.

## నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం..

### ఆ రికార్డు సాధించిన తొలి భారతీయ నటుడు



'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ అరుదైన ఘనతను సాధించారు. భారతీయ సినిమా చరిత్రలో హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణను UKలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ గుర్తింపుతో సత్కరించింది. భారతీయ చలన చిత్ర చరిత్రలో ఇలాంటి గౌరవం పొందిన మొట్టమొదటి నటుడిగా బాలకృష్ణ రికార్డులకెక్కాడు. ఇక ఈ అసాధారణమైన విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో బాలకృష్ణ సాధించిన విజయాలను ఈ సందర్భంగా వేడుకగా జరుపుకోనున్నారు. బాలకృష్ణ అభిమానులు, చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ఈ అరుదైన ఘనతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రూ.100 కోట్ల క్లబ్‌లో విజయ్ సేతుపతి 'సార్ మేడమ్'




తమిళ నటుడు విజయ్ సేతుపతి నేషనల్ అవార్డు విన్నర్ నటినిత్యా మీనన్‌ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'తలైవన్‌తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో డబ్ చేశారు మేకర్స్. ఈ చిత్రం తమిళంలో జూలై 25న విడుదల కాగా.. తెలుగులో ఆగష్టు 01న ప్రేక్షకుల ముందుకు వచ్చి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.100 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం,కన్నడ భాషల్లో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహించగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్‌త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు.

## సినీ పరిశ్రమ ప్రముఖులతో సీఎం రేవంత్ భేటీ.. !



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులతో సమావేశం అయ్యారు. కాగా కార్మికుల సమస్యలను పరిష్కరించినందుకు టాలీవుడ్ ప్రముఖులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమలో పని వాతావరణం సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్న నటీనటులు, సాంకేతిక నిపుణులు పరిశ్రమలోకి కొత్తగా రావడానికి నైపుణ్యాలను పెంపొందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం చెప్పారు. కార్పస్ ఫండ్ ఏర్పాటు ద్వారా నైపుణ్యాభివృద్ధి కోసం సహకారం అందిస్తామన్నారు. అలానే స్కిల్ యూనివర్సిటీలో సినీ పరిశ్రమకు అవసరమైన ప్రత్యేక కోర్సులు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశానికి హాజరైన ప్రముఖులలో నిర్మాతలు.. అల్లు అరవింద్, డి. సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి కిషోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డీవీవీ దానయ్య, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీప్రసాద్ ఉన్నారు. అలానే దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీను, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల ఉన్నారు.

## 'ఓజి'తో అకిరా గ్రాండ్ డెబ్యూ? నిజమేనా?



ఇప్పుడు మన టాలీవుడ్ నుంచి రిలీజ్ కి రాబోతున్న పలు భారీ చిత్రాల్లో గట్టి హైప్ ఉన్న చిత్రం "ఓజి" కూడా ఒకటి. దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ సినిమా ఒకో అప్డేట్ తో మరింత హైప్ పెంచుకుంటూ వస్తుంది. ఇక ఈ సినిమాపై ఉన్న కొన్ని ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ లో మరో టాక్ కొత్తగా ఊపందుకుంది. ఈ సినిమాలో పవన్ వారసుడు అకీరానందన్ ఉన్నాడని ఓ టాక్ ఉంది. మొన్న వచ్చిన ఫైర్ స్టార్మ్ సాంగ్ లో కూడా కొన్ని విజువల్స్, స్క్రీన్ ప్రెజెన్స్ అకిరాకి సెట్ అవుతున్నాయని ఫ్యాన్స్ గమనించారు. ఇప్పుడు మళ్ళీ ఓ మెగా క్యామియో సినిమాలో ఉన్నట్టుగా టాక్ మొదలైంది. ఇది అకిరా పైనే అంటూ మళ్ళీ హాట్ టాపిక్ మొదలైంది. ఈ సినిమాలో పవన్ పై మూడు దశలు కనిపించనున్నాయి అని గతంలో ఈ సినిమాకి వర్క్ చేసిన నటుడు ఒకరు రివీల్ చేశారు. అందులో పవన్ యంగ్ ఏజ్ స్టేజ్ కూడా ఒకటి. మరి అందులో అకిరాని కానీ సెట్ చేస్తే థియేటర్స్ బ్లాస్ట్, అకిరాకి ఇంతకు మించిన సిల్వర్ స్క్రీన్ డెబ్యూ మరొకటి ఉండదని చెప్పవచ్చు. అయితే కొంతమంది అందులో నిజం లేదని కూడా అంటున్నారు. కానీ ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది మాత్రం కాలమే సమాధానం చెప్పాలి.

## అక్కడ మార్కెట్ లో 'కూలీ' రికార్డు వసూళ్లతో హిస్టరీ!



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ లో చేసిన లేటెస్ట్ చిత్రమే "కూలీ". గట్టి అంచనాలు నడుమ వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో డివైడ్ టాక్ తో కూడా 400 కోట్లకి పైగా వసూళ్లు అందుకొని దుమ్ము లేపింది. ఇక తెలుగు, తమిళ రాష్ట్రాల్లోనే కాకుండా యూ ఎస్ మార్కెట్ లో కూడా కూలీ చిత్రం ఇప్పు డు ఆల్ టైం రికార్డు గ్రాసర్ ని నిలిచినట్టు డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అక్కడ 6.719 మిలియన్ డాలర్స్ గ్రాస్ తో ఆల్ టైం రికార్డు గ్రాసింగ్ తమిళ సినిమాగా మొదటి స్థానంలో నిలిచిందట. దీనితో ఒక్క నార్త్ అమెరికా మార్కెట్ నుంచే కూలీ 58 కోట్లకి పైగా గ్రాస్ అందుకొని అదరగొట్టింది. ఇక నెక్స్ట్ ఎక్కడ మార్క్ దగ్గరకి కూలీ రీచ్ అవుతుందో చూడాలి. ఇక ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్, సౌబిన్ సాహిర్ తదితరులు నటించగా అనిరుద్ సంగీతం అందించాడు. అలాగే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999